క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జనగామ: పట్టణంలోని గీతానగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గోకుల్‌నగర్, గీతానగర్, వికాస్‌నగర్, అరవింద్ నగర్, శామీర్‌పేట గడ్డ ఏరియాలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ సౌమ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు నగదు పురస్కారం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రానికి చెందిన వీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగురి ఉమారాణి యాకన్నగౌడ్ ఆధ్వర్యంలో టెన్త్ పరీక్షల్లో మండలంలో 15 పాఠశాలల్లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన 15 మంది విద్యార్థులు ఒక్కొక్కరికి రూ. 10,016 చొప్పున నగదు అందజేయనున్నట్లు గురువారం ప్రకటించారు. పాలకుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఎం. తరణి 573 మార్కులు, చెన్నూరు మహర్షి విద్యామందిర్‌కు చెందిన లక్ష్మీ ప్రణీత 571, వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన పి.శృతి 562, గూడూరు గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి ఏ.తేజశ్రీ 557, వల్మిడి ఉన్నత పాఠశాలకు చెందిన జి ఇందూప్రియ 544, పాలకుర్తి కేజీబీవీకి చెందిన జి శ్రీలక్ష్మి 544, ఈరవెన్ను ఉన్నత పాఠశాల అమీనా 543, పాలకుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన ఎల్.అఖిల 540, విస్నూరు ఉన్నత పాఠశాల విద్యార్థి బి దీక్షిత 531, మల్లంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన బి దుర్గా 528, దర్దేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి జె జెస్సిన్ 526, ముత్తారం ఉన్నత పాఠశాలకు చెందిన బి ధనలక్ష్మి 510, జె.హరిత 506 (బమ్మెర ఉన్నత పాఠశాల)కు నగదు పారితోషకం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

కరాటేతో ఆత్మస్థైర్యం

జఫర్‌గఢ్: శారీరక దృఢత్వంతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కరాటే శిక్షణ ఎంతో దోహదపడుతుందని ఎంపీడీఓ సుమన్ పేర్కొన్నారు. గురువారం తమ్మడపల్లి (జి) గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవి ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరాన్ని ఎంపీడీఓ ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో పిల్లలకు కరాటే శిక్షణ ఇచ్చేందుకు ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సీతారామయ్య, డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర సెక్రెటరీ, కోచ్ అన్నెపు రాజేంద్రం, పంచాయతీ కార్యదర్శి హరీష్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

దేవరుప్పుల: అకాల మృతి చెందిన యాదయ్య కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకుంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం ధర్మపురంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వంగాల చిన యాదయ్య మృతి చెందగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి, మాజీ ఎంపీపీ బస్వసావిత్రి మల్లేషం, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, ఏల సోమసుందర్, నర్సింహులు, సోమనర్సయ్య ఉన్నారు.

పరామర్శ

పాలకుర్తి: మండలంలోని టీఎస్‌కేతండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు భూక్య పంతులు సతీమణి బక్కమ్మ (55) పాము కాటుతో మృతి చెందింది. కాగా, గురువారం మాజీ మంత్రి దయాకర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

చిల్పూరు: వెంకటేశ్వరపల్లి గ్రామ బస్‌స్టేజీ సమీపంలో గురువారం ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్లబండ గ్రామానికి చెందిన తుపాకుల వెంకటయ్య భార్య శాంతమ్మతో కలిసి టీవీఎస్ ఎక్సెల్‌పై పల్లగుట్టలో బొడ్రాయి పండగ కోసం బంధువుల ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో వెవంకటేశ్వరపల్లి గ్రామ సమీపంలో వారి ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అక్కడకు చేరుకుని క్షతగాత్రులను 108 అంబులెన్స్ వాహనంలో చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

గానుగుపహాడ్ క్రాస్ వద్ద ఒకరికి..

జనగామ రూరల్: రోడ్డుప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం గానుగుపహాడ్ క్రాస్ వద్ద చోటు చేసుకుంది. గానుగుపహాడ్ గ్రామానికి చెందిన రెడ్డ బోయిన రాజేష్ ద్విచక్ర వాహనంపై పెట్రోల్ పోయించుకోవడానికి గ్రామ శివారులోని బంక్‌కు వెళ్లి వస్తుండగా జనగామ–నర్మెట రోడ్డులోని గానుగుపహాడ్ క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీ కొట్టడంతో వెంటనే కిందపడ్డాడు. తలకు తీవ్రగాయం కావడంతో వెంటనే జనగామలోని ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా మేడే


జనగామ రూరల్: మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి


జనగామ రూరల్: బీఆర్టీయూ జెండా ఎగరవేస్తున్న నాయకులు


జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి)లో మహిళా దప్పు కళాకారుల ప్రదర్శన


రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..


నర్మెటలో.. సీపీఎం నాయకులు

సాక్షి నెట్‌వర్క్: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు పార్టీ జెండాలు ఆవిష్కరించి మేడే వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిలాల్లి అంటూ ర్యాలీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో కామాక్షి ఫంక్షన్ హాల్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ హక్కుల సాధనకోసం కృషి చేయాలని అన్నారు. కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్: జెండా ఆవిష్కరిస్తున్న బీఎస్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర కార్యదర్శి మధు


రఘునాథపల్లి: నిడిగొండ గోదాంల వద్ద జెండా ఆవిష్కరణలో సీఐటీయూ నాయకులు


జనగామ: మేడేలో టీఎన్‌టీయూసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీడీపీ నాయకుడు జేరుపోతుల కుమార్


నర్మెట...సీపీఐ ఆధ్వర్యంలో...


లింగాలఘణపురంలో..


జఫర్‌గఢ్: తిమ్మంపేటలో..


చిల్పూరులో..


పాలకుర్తి టౌన్: రాజీవ్ చౌరస్తాలో జెండా ఆవిష్కరిస్తున్న రమేశ్‌రాజా


స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకల్లో సీపీఎం నాయకులు


జఫర్‌గఢ్: వేడుకల్లో సీపీఐ నాయకులు, కార్యకర్తలు


బచ్చన్నపేట: జెండా ఆవిష్కరణలో సీపీఎం నాయకులు


కొడకండ్లలో.. హమాలీ కార్మికులు

క్రీడలతో శారీరక దృఢత్వం

- బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి

జనగామ రూరల్: క్రీడలతో యువతకు శారీక దృఢత్వం పెంపొందుతుందని బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి అన్నారు. గురువారం ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్టెన్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ రాజమౌళి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ ఆర్టీఏ సభ్యుడు చిలివేరు అభిగౌడ్, కాంగ్రెస్ పార్టీబీసీ సెల్ అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ రాజు, సీనియర్ కోఆర్డినేటర్ ఆంజనేయులు పాల్గొన్నారు.


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి

కులగణనలో తెలంగాణ దేశానికి ఆదర్శం


మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

జనగామ: కులగణన చేపట్టాలంటూ రాహుల్, సోనియా గాంధీ డిమాండ్, ఒత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డితో కలిసి గురువారం జనగామలో ఆయన మాట్లాడారు. జిల్లా సందీప్, మాజీ ఎంపీటీసీ నీల రమేష్, హరికృష్ణ, మ్యాకల రమేష్, అఖిల్, యూత్ కాంగ్రెస్ జనగామ మండల ఉపాధ్యక్షులు బక్క ప్రవర్ధన్, అజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ పోరాటంతోనే కేంద్ర నిర్ణయం

పాలకుర్తి: రాహుల్ గాంధీ, సోనియాగాంధీ పోరాటతోనే కేంద్ర ప్రభుత్వం కులగణనపై సర్వే చేయించాలని నిర్ణయం తీసుకుందని ఓబీసీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ పులి గణేశ్ అన్నారు. పాలకుర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని కులాలను గణన చేయడం వల్ల విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో అవకాశం లభిస్తుందన్నారు.

విద్యార్థులకు సన్మానం


జఫర్‌గఢ్: విద్యార్థినులను సన్మానిస్తున్న ఎంపీడీఓ సుమన్

జఫర్‌గఢ్: పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన తమ్మడపల్లి (జి) ప్రభుత్వ ఉన్నత పాఠశా విద్యార్థినులను ఎంపీడీఓ సుమన్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్, హెచ్‌ఎం సీతారామయ్య, ఉపాధ్యాయుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా, తిడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాపాక శిరీష 547 మార్కులు సాధించగా హెచ్‌ఎం సదానందం విద్యార్థినితో కలిసి సన్మానించారు. టీచర్ సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌యువ వికాసానికి ధ్రువపత్రాలు అందజేయండి

రఘునాథపల్లి: రాజీవ్‌యువ వికాసం పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 3 వరకు మండల పరిషత్ కార్యాలయంలో ధ్రువపత్రాలు అందజేయాలని రఘునాథపల్లి, బచ్చన్నపేట ఎంపీడీఓలు గార్లపాటి శ్రీనివాసులు, వెంకట మల్లికార్జున్ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆన్‌లైన్ డాకుమెంట్‌తో పాటు దరఖాస్తుదారులు తమ దృవపత్రాలు తప్పని సరిగా ఎంపీడీఓ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. 3న సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని, లేని ఝెడల ఇందుకు పూర్తి భాద్యత దరఖాస్తు దారులదే అని పేర్కొన్నారు.

పుస్తెమట్టెలు అందజేత



బచ్చన్నపేట: జయాల గ్రామానికి చెందిన గిద్దెల పుష్ప–నర్సయ్య దంపతుల కూతురు రాణి వివాహానికి వాస్వీక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డిలు పుస్తెమట్టెలను అందించారు. అలాగే కొన్నె గ్రామానికి చెందిన ఉప్పల లతలింగారెడ్డి దంపతుల కూతురు వినీష వివాహానికి సామాజిక కర్త కోడూరి శివకుమార్‌గౌడ్ రూ. 5 వేలు అందించారు. ఆముదాల భూపాల్‌రెడ్డి, బాలయ్య, కర్ణాకర్, రాకేష్, ప్రశాంత్, వెంకటేష్, సంపత్ పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

తరిగొప్పుల: కూతురే కొడుకై తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలకేంద్రానికి చెందిన మంద రవి(40) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. కొడుకులు లేకపోవడంతో పెద్దకూతురు మహన్య తలకొరివి పట్టింది. మృతుడికి భార్య స్వాతి, కూతుళ్లు మహన్య, మన్విక ఉన్నారు. కుటుంబ పెద్ద మృతితో రోడ్డున పడ్డారని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఆకునూరి రమేష్‌ను ఆర్టీఓ డీఎస్ వెంకన్న గురువారం శాలువాతో సత్కరించారు. వరంగల్ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన రమేశ్ వ్యక్తిగత పనులపై స్టేషన్ ఘన్‌పూర్‌కు రాగా విషయం తెలుసుకున్న ఆర్టీఓ రిటైర్డ్ ఆర్మీ జవాన్‌ను సన్మానించారు.

నగర సంకీర్తన



జనగామ రూరల్: శ్రీ రామదాసు భజన మండలి టీఎస్ సేవా సొసైటీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మాన్యపూ సిద్దేశ్వరస్వామి ఆధ్వర్యంలో గురువారం నగర సంకీర్తన నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో మృతి చెందిన పర్యాలకుల ఆత్మకు శాంతి చేకూరాలని నగర సంకీర్తన చేపట్టినట్లు పట్టణ అధ్యక్షుడు బిజ్జాల శ్రీకాంత్ తెలిపారు. ఈ క్యాక్రమంలో భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. కాగా, బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ భజన మండలి బృందానికి ప్రజలకు కృతజ్ఞత తెలిపారు.

మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం


జనగామ రూరల్: మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

జనగామ రూరల్/నర్మెట/పాలకుర్తి టౌన్: ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్‌లో జనగణనతో పాటు కులగణన ఆమోదాన్ని స్వాగతిస్తూ జిల్లా వ్యాప్తంగా బీజేపీ బీజేపీ శ్రేణులు మోదీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సిబ్బందికి అన్నదానం

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, ఛాగల్లు గ్రామాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపాలిటీ సిబ్బందికి స్థానిక వాసవి వనిత ప్లాటినం క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా క్లబ్ అధ్యక్షురాలు గన్ను కళావతి, ప్రధాన కార్యదర్శి పోకల స్వర్ణమంజుల ఆధ్వర్యంలో పారిశుద్య సిబ్బందిని సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ హాజరై మాట్లాడారు. మేడే సందర్భంగా కార్మికులకు సన్మానం, అన్నదానం కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, ఈమేరకు వాసవి వనిత ప్లాటినం క్లబ్ బాధ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే ప్రోత్సాహంతో సిబ్బంది మరింత బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఘన్‌పూర్ మాజీ ఎంపీటీసీ మునిగెల రాజు, జీడి రమేష్, మున్సిపల్ అధికారులు, కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్, పూర్ణచందర్, రవీందర్, స్వామి, నీల శ్రీను, చంద్రమౌళితో పాటు తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్ తదితరులు


ఆరోగ్యంగా ఉంటేనే చదువులో ప్రతిభ


సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎంఈఓ విష్ణుమూర్తి

లింగాలఘణపురం: విద్యార్థులు మానసిక, శారీరక ఆరోగ్యంగా ఉంటేనే చదువులో ప్రతిభ చూపించొచ్చని ఎంఈఓ విష్ణుమూర్తి అన్నారు. గురువారం వనపర్తి ఉన్నత పాఠశాలలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలబాలికలతో పాటు ఈ క్యాంపులో వాలీబాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జూన్ 6వ తేదీ వరకు శిక్షణ శిబిరం ఉంటుందని చెప్పారు. ఉదయం 6 నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపు నిర్వహణ బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయుడు పూజారి కుమార్ చేపడుతారని చెప్పారు. అదేవిధంగా భూపాలపల్లి జిల్లా నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పది మంది విద్యార్థులకు ఉచితంగా డ్రెస్సులు, కిట్లను అందజేశారు.

అంధకారంలో రైల్వే ట్రాక్ దారి

- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు


చిమ్మచీకట్లో ఉన్న రైల్వేట్రాక్ దారి

జనగామ: పట్టణంలోని 30వ వార్డు పరిధిలోని రైల్వే ట్రాక్ దారిలో అంధకారం అలుముకుంది. కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగక పోవడంతో రాత్రి పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ దారిలో చిమ్మ చీకట్లో వెళ్లాలంటే వణికి పోతున్నారు. రాత్రి సమయంలో హైదరాబాద్, వరంగల్ నుంచి రైలు దిగిన కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు, ఆయా వర్గాలకు చెందిన ప్రజలు వీవర్స్ కాలనీ, అంబేడ్కర్‌నగర్‌కు కాలినడకన వెళ్లే సమయంలో కుక్కలు, కోతులు వెంబడిస్తూ పరుగులు పెట్టిస్తున్నాయి. వీధి దీపాలు వెలగక పోవడంతో చీకట్లో చాలా మందికి ప్రమాదాలు ఎదురవుతున్నాయి. పురపాలిక అధికారులు వెంటనే స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో మునిసిపల్ పాలన ఉందా లేదా అన్న ట్టుగా మారిపోయిందని తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

సంక్షిప్త సమాచారం

బాక్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: డీవైఎస్‌ఓ జనగామ వారి ఆధ్వర్యంలో ఘన్‌పూర్ జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత బాక్సింగ్ శిక్షణ శిబిరాన్ని ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఉచిత బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. హెచ్‌ఎం సంపత్, పీఈటీ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, గజ్జెల రాజు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవాలి

బచ్చన్నపేట: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కొమురవెల్లి దేవస్థాన ధర్మకర్త కొప్పురపు జయప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం బండనాగారం గ్రామంలో పదో తరగతిలో మండల టాపర్ పల్లపు స్పందనను శాలువాలతో ఆయన సన్మానించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

పాలకుర్తి: విద్యుదాఘాతానికి ఆవు మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని విస్నూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఐలేని సమ్మయ్య వ్యవసాయ బావి వద్ద ఆవు మేత మేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రూ.40 వేలు విలువ చేసే ఆవు మృతి చెందిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

నివాళి

రఘునాథపల్లి: కోమళ్ల గ్రామానికి చెందిన పిండి లచ్చమ్మ గురువారం అనారోగ్యంతో మరణించింది. సమాచారం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి కోమళ్లకు చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.